వ్యవసాయం

1. రైతు మొట్టమొదటి సారిగా చేసే సాగు పని?

జ. దుక్కి దున్నడం

2. దుక్కి దున్నడం వల్ల నేల ఏ విధంగా తయారవుతుంది?

జ. గుల్లబారి, మెత్తగా

3. నేల మెత్తగా, మృదువుగా ఉండటం వల్ల ఉపయోగం?

జ. ఉపరితల వైశాల్యం పెరిగి, ఎక్కువ నీరు నిల్వ ఉంటుంది

4. నేల గుల్లగా ఉండటం వల్ల ఉపయోగం?

జ. మొక్కల వేళ్లు అన్ని దిశలా వ్యాపిస్తాయి

5. ఎక్కువ పోషక పదార్థాలను మొక్కలు శోషించు కోవడానికి నేల ఏవిధంగా ఉండాలి?

జ. గుల్లగా

6. దున్నిన నేలలో ఉష్ణోగ్రత ఏవిధంగా ఉంటుంది?

జ. నేలంతా ఒకే విధంగా

7. దుక్కి దున్నడం వల్ల ఉపయోగం ?

జ. మొక్కల వేళ్ల శ్వాసక్రియకు ఉపయోగపడుతుంది

8. భూమి దున్నడానికి ఏ పరికరాన్ని ఉపయోగిస్తారు?

జ. నాగలి

9. నాగలి ఏ ఆకారంలో ఉంటుంది?

జ. 'T'

10. నేలను చదును చేయడం వల్ల ఉపయోగం?

జ. నీరు, పోషకాలు సమంగా సర్దుబాటవుతాయి

11. చదును చేయడం కోసం నేలను ఏ విధంగా చేస్తారు?

జ. మడులు(బ్లాక్‌లు)గా విభజిస్తారు

12. చిన్న మడులను చదును చేయడానికి ఏ పరికరాన్ని ఉపయోగిస్తారు?

జ. చదును పలక

13. విత్తనాలను విత్తే ముందు ఎటువంటి వాటిని ఎంపిక చేసుకోవాలి?

జ. వ్యాధి లేని వాటిని

14. నిల్వ ఉంచిన విత్తనాలకు తడి తగిలితే వాటిపై ఏవి పెరుగుతాయి?

జ. శిలీంధ్రాలు, బాక్టీరియాలు

15. విత్తనాలను విత్తేముందు ఏమి చేయాలి?

జ. రసాయనాలతో శుద్ధి చేయాలి

16. పొలంలో విత్తనాలను చల్లే ముందు వాటిని ఎన్ని గంటలు నీటిలో నానబెట్టాలి?

జ. 24

17. విత్తనాలను విత్తే మరొక పద్ధతి?

జ. బ్రాడ్ కాస్టింగ్

18. మెట్ట వ్యవసాయంలో పప్పులు, వేరుశనగ గింజలు ఏ పద్ధతిలో చల్లుతారు?

జ. బ్రాడ్ కాస్టింగ్

19. మెట్ట వ్యవసాయంలో బ్రాడ్ కాస్టింగ్ పద్ధతినుపయోగించి ఏయే విత్తనాలు చల్లుతారు?

జ. పప్పులు, వేరుశనగ

20. విత్తనాలు చల్లడానికి ఉపయోగించే పరికరం?

జ. గొర్రు

21. సాగు మొక్కలతో పాటు పోటీ పడి పెరిగే మొక్కలను ఏమంటారు?

జ. కలుపు మొక్కలు

22. కలుపు మొక్కల విత్తనాలు వేటి ద్వారా వ్యాప్తి చెందుతాయి?

జ. గాలి, నీరు, జంతువులు

23. కలుపు మొక్కలను తొలగించడానికి ఎన్ని పద్ధతులు ఉన్నాయి?

జ. రెండు(భౌతిక, రసాయనిక పద్ధతులు)

24. కలుపు మొక్కలను తీసివేయడానికి ఉపయోగించే పరికరం?

జ. పళ్ల నాగలి(గుంటక)

25. కలుపు మొక్కలను నాశనం చేసే రసాయనాలను ఏమని పిలుస్తారు?

జ. గుల్మ నాశకాలు

26. గుల్మనాశకాలకు మరో పేరు?

జ. హెర్బిసైడ్స్

27. గుల్మనాశకాలకు ఉదాహరణ?

జ. 2,4–D

28. 2, 4-D అంటే?

జ. 2,4 డైక్లోరోఫినాక్సీ ఎసిటిక్ ఆమ్లం

29. గుల్మనాశకాలు వేటిలో కరుగుతాయి?

జ. నీటిలో

30. కలుపు మొక్కలను నియంత్రించేందుకు సరైన విధానం?

జ. పంట మార్పిడి

31. కలుపు మొక్కల నివారణకు ఉపయోగించే మరో పద్ధతి?

జ. జీవక్రియా విధానం

32. మొక్కలకు ఉపయోగపడే లవణాలు వేటిలో కరుగుతాయి?

జ. నీరు

33. నీటిని పొలం ఉపరితల భాగంపై చిమ్మడానికి ఏ పద్ధతిని అవలంబిస్తారు?

జ. స్ప్రింక్లర్ నీటి పారుదల పద్ధతి

34. స్ప్రింక్లర్ నీటి పారుదల పద్ధతిలో నీటిని చిమ్మడానికి వేటిని ఉపయోగిస్తారు?

జ. స్ప్రింక్లర్లు

35. స్ప్రింక్లర్ నీటి పారుదల పద్ధతిని ఎటువంటి నేలల్లో ఉపయోగిస్తారు?

జ. ఎక్కువ లోతులేని ఇసుక భూములు, మెట్టపల్లాలుగా ఉండే నేలల్లో

36. చెరకు, కూరగాయల పొలాలకు నీటిని చిమ్మడానికి ఏ పద్ధతిని అవలంబిస్తారు?

జ. చాళ్ల నీటి పారుదల పద్ధతి

37. విత్తనాలను విత్తడానికి ముందుగా ఎరువులుగా వేటిని ఉపయోగిస్తారు?

జ. అమ్మోనియం, పొటాషియం సల్ఫేట్, యూరియా

38. సహజ ఎరువులు వేటి మిశ్రమాలు?

జ. పచ్చిరొట్ట, పశువుల పేడ, చీకిపోయిన గడ్డి

39. పచ్చి ఎరువు తయారీలో ఏ మొక్కలను ఉపయోగిస్తారు?

జ. చిక్కుడు వంశపు మొక్కలు

40. పచ్చిరొట్టకు వేటిని ఉపయోగిస్తారు?

జ. జనుము, పప్పుధాన్యాలు, అవిసె మొక్కలు

41. కర్రనాగలిని ఏ చెట్టునుపయోగించి తయారు చేస్తారు?

జ. తుమ్మ మొద్దుల నుంచి

42. మట్టి గడ్డలను పొడిగా చేసేందుకు ఏ పరికరాన్ని ఉపయోగిస్తారు?

జ. కర్రదుంగ

43. నేలను ఎత్తుపల్లాలు లేకుండా ఏకరీతిలో ఉంచడానికి ఏ పనిముట్టు అవసరం అవుతుంది?

జ. చదును చేసే పరికరం

44. మడ్లగొర్రు వల్ల ఉపయోగం?

జ. కలుపు మొక్కలు, అనవసరపు మొక్కలను తొలగించొచ్చు

45. సాళ్ల మధ్య దూరం ఏకరీతిలో ఉండేట్లు చేయడానికి ఏ పరికరాన్ని ఉపయోగించాలి?

జ. విత్తనాలు చల్లు గొర్రు